ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ కుట్ర

- టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సంగాలలో వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి మాయమాటలు నమ్మొద్దని కోరారు. గురువారం మండలంలోని సంగాల, వరదాపురం, విశ్వనాథపురం, చిన్నేకుంటపల్లి, ఓబుళాపురం, కోడేకండ్ల, రామాపురం గ్రామాల్లో పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పింఛన్లు, వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, భూ సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవరత్నాల్లోని పథకాలతో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. మొన్నటి వరకు ఈ పథకాలతో రాష్ట్రం శ్రీలంక, పాకిస్తాన్ అయిపోతుందని తప్పుడు ప్రచారం చేసిన టీడీపీ నేతలు ఇప్పుడు పేర్లు మార్చి మేము కూడా పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ ఎన్నికల గిమ్మిక్కులను నమ్మొద్దని సూచించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. నవరత్నాల్లోని పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఒకప్పుడు సంక్షేమ పథకాలకు అర్హత పొందాలంటే రోజుల తరబడి ఆయా గ్రామాల్లోని పెత్తనం చేసే నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేదని తెలిపారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే పథకాలు వస్తున్నాయని గుర్తు చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సహకారం సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీరాములు, సర్పంచులు కంచనగారి రాజశేఖర్‌రెడ్డి, బండి సరస్వతి, ఎంపీటీసీ సభ్యులు బొగ్గ నాగేంద్ర, బండి రాములమ్మ నాయకులు సూర్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, చంద్ర, రమణయ్య, బండి వీరనారప్ప, నారాయణస్వామి, బండి నాగభూషణ, బండి ఆదినారాయణ, సూరీ, మస్తాన్, శ్రీనివాసులు, కప్పల నారాయణస్వామి, కప్పల నాగన్న, కప్పల పెద్దప్ప, ప్రకాష్, సోమశేఖర్, బ్యాల్ల పెదయ్య పాల్గొన్నారు.

రూ.4.58 కోట్లతో అభివృద్ధి పనులు

బత్తలపల్లి: మండలంలోని ఓబుళాపురం సచివాలయం పరిధిలో రూ.4.58 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రామాపురం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు సీసీ రోడ్లు, తాగునీటికి రూ.20 లక్షలు, సీసీ రోడ్లకు రూ.14 లక్షలు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ.21 లక్షలు, సచివాలయ నిర్మాణానికి రూ.43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.23.94 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.20.80 లక్షలు, మన బడి నాడు-నేడు కింద ఫేస్-1 కింద రూ.18.29 లక్షలు, ఫేస్-2 కింద రూ.117.90 లక్షలు, జలజీవన్ మిషన్ కింద పైపులైన్‌కు రూ.1.97 లక్షలు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి రూ.16 లక్షలు, తాగునీటి బోరు, మోటర్లు, పైపులైన్‌కు రూ.4.80 లక్షలు, చిన్నేకుంటపల్లిలో పైపులైన్‌కు రూ.1.60 లక్షలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.3 లక్షలు, గృహ నిర్మాణాలకు రూ.151.20 లక్షలు మొత్తం రూ.458.60 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, సర్పంచు బండి సరస్వతి, ఎంపీటీసీ సభ్యురాలు బండి రాములమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



నల్లచెరువులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి: వచ్చే ఎన్నికల్లో కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని హ్యాట్రిక్ కొడదాం.. గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 'కదిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఇప్పటికే ఇక్కడ వరుసగా రెండు సార్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో సైతం వైఎస్సార్‌సీపీ ఇక్కడ గెలవడం ఖాయం. పార్టీ అధిష్టానం కదిరి ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చినా తనతో పాటు ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా పని చేద్దాం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుందాం' అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'టికెట్ విషయంలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉందాం. ఎవ్వరూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు.' అని పార్టీ శ్రేణులకు సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

నల్లచెరువు: సీఎం జగనన్న ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వివక్షకు తావు లేకుండా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయం -1 భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను గుర్తించి వారి సమస్యలను గ్రామ, వార్డు సచావాలయాల ద్వారా పరిష్కరించారన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేస్తున్నారన్నారు. ఇప్పటి వరకూ డీబీటీ ద్వారా ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా రూ.2 లక్షల కోట్లు జమ చేశారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సీఎం జగనన్నను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు. సచివాలయ స్థల దాతలు జీవన ప్రశాంత్, ప్రతాప్, శేష ఆంజనేయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, సుమియా, భాస్కర్‌రెడ్డి, నరసింహా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, మాజీ సర్పంచ్ రవికుమార్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, నాయకులు

ధర్మవరం: అర్హుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 31వ వార్డులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లులేని నిరుపేదలు ఉండకూడదనే ఉద్దేశంతో జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చెబితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు వచ్చేవని తెలిపారు. అయితే జగన్ పాలనలో నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ పథకాల డబ్బు జమ అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలు మళ్లీ రావాలంటే జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం వార్డులో చేపట్టిన అభివృద్ధి పనుల బ్యానర్‌ను విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రమణమ్మ, రమాదేవి, చింతా పెద్ద యల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తోపుదుర్తి వెంకట్రాముడు, భాస్కర్‌రెడ్డి, బాలం గోపాల్, జింకా కంబగిరి, శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి



పథకాల లబ్ధిని వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం: అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని 29వ వార్డు సుందరయ్య నగర్‌లో గురువారం ముందస్తు ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అందించిన పథకాలు వివరిస్తూ మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ధర్మవరానికి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఐదేళ్ల కాలంలో ధర్మవరం నియోజకవర్గంలో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ.2 వేల కోట్లకు పైగా ప్రజల ఖాతాల్లోకి వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందించామని ప్రజలకు వివరించారు. ధర్మవరానికి ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధిని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసి చూపించారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



ఈవీఎం పనితీరును వివరిస్తున్న ఎంఈఓలు

ధర్మవరం అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు గోపాల్‌నాయక్, రాజేశ్వరి తెలిపారు. పట్టణంలోని శ్రీసత్యకృప మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అర్హత ఉన్న విద్యార్థినులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరిసరాలను కాపాడాలి

కనగానపల్లి: అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ ప్రమీలాకుమారి తెలిపారు. గురువారం ముక్తాపురంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళలకు పొడి, తడి పదార్థాలు వేసే చెత్త బుట్టలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, ఏటీఎల్ రఘురాం, సీఓ రామకృష్ణ, సర్పంచ్ నారాయణ, కార్యదర్శి వెంకటరాముడు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెలిమి వద్ద సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయస్వామి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం వేదమంత్రాల నడుమ రుద్రాభిషేకం నిర్వహించారు. త్రిశతి నామాల పూజ, ప్రాంతం దీక్ష, సాయం దీక్ష, నవగ్రహ, లక్ష్మీనారాయణ, మహాలక్ష్మి హోమాలు చేపట్టారు. 29వ తేదీన కలశపూజ ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు చేపడుతామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రాయితీపై గడ్డి విత్తనాలు

బత్తలపల్లి: మండలంలోని పాడి రైతులకు పశుగ్రాస కొరత రాకుండా ఉండేందుకు ప్రభుత్వం రాయితీపై గడ్డి విత్తనాలు అందిస్తోందని ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక పశువైద్యశాలలో రైతులకు గడ్డి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులకు రాయితీపై రూ.23లకే కేజీ విత్తనాలను అందిస్తోందన్నారు. గడ్డి విత్తనాలు కావాల్సిన రైతులు రూ.115 చెల్లించి 5 కేజీల విత్తన ప్యాకెట్‌ను తీసుకోవాలన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు నకలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. బోరుబావుల కింద వేసవిలో రైతులు పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధర్మవరం యువతికి గోల్డ్‌మెడల్

ధర్మవరం అర్బన్: ధర్మవరానికి చెందిన ఏఎస్ఐ చెన్నకేశవులు కుమార్తె సాయికీర్తి గోల్డ్‌మెడల్ అందుకుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్‌లో చదివిన ఆమె రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం సాధించింది. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సీతారామారావు చేతులమీదుగా గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్లు అందుకున్నట్లు గురువారం కుటుంబ సభ్యులు తెలిపారు.

కోవిడ్ జాగ్రత్తలు పాటించాలి

బత్తలపల్లి: దేశంలో కొత్త కరోనా వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కరోనా జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ యుగేశ్వరిదేవి తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలో రెండు కేసులు నమోదైనట్లు చెప్పారు. మాస్కులు ధరించడం, శానిటైజర్ వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యాలయాల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సామాజిక దూరం పాటించాలని సూచించారు.

మామిడి చెట్ల నరికివేత



నరికివేసిన చెట్లను చూపుతున్న రైతు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని న్యామద్దెలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నరసింహులుకు చెందిన మామిడిచెట్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి నరికివేశారు. బాధితుడు తెలిపిన మేరకు..పదేళ్ల నుంచి మామిడిచెట్లను సంరక్షిస్తున్నట్లు తెలిపాడు. కోతకు వచ్చిన సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు 15 చెట్లు వరకు నరికివేశారన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షల మంజూరు



మృతుడి కుటుంబ సభ్యులకు రశీదు అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని నేలకోట తండాకు చెందిన బనావత్ దుర్గానాయక్ గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి అప్పట్లో వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేల తక్షణ సాయం అందజేశారు. మిగిలిన రూ.4,90,000 నగదు గురువారం మృతుడి భార్య బానావత్ లక్ష్మీదేవి బాయి అకౌంట్‌లో జమ అయినట్లు సర్పంచ్ శాంతి బాయి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వైఎస్సార్ బీమా పథకం ద్వారా ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు అందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, నాయకులు రవీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం



సర్టిఫికెట్లు, మెడల్స్ అందిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్

ధర్మవరం: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాసులు విచ్చేసి క్రీడా జ్యోతిని వెలిగించారు. క్రీడలు విద్యలో ఒక భాగమని విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ క్రీడా విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఎస్పీ శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ చేతులమీదుగా సర్టిఫికెట్లు, మెడల్స్, బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



జూడో పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన నసనకోట విద్యార్థులు

రామగిరి: మండలంలోని నసనకోటకు చెందిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచినట్లు హెచ్ఎం నాగరత్న, పీడీ చామంతి గురువారం పేర్కొన్నారు. కొన్నిరోజులుగా అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జరుగుతున్న జూడో సెంట్రల్ లీగ్ పోటీల్లో పెనుకొండజోన్‌కు సంబంధించి బాలికల విభాగంలో హరిణి, సుమలత గోల్డ్ మెడల్, తేజశ్విని సిల్వర్‌మెడల్ సాధించారు. బాలుర విభాగంలో రఘురామ్, విజయరాజు, ముద్దుకృష్ణ, సాయిచరణ్ గోల్డ్‌మెడల్స్ సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచారన్నారు.

నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పర్యటన

ముదిగుబ్బ: సిరిగారిపల్లి, పెద్దన్నగారిపల్లి, పైపేడు, మద్దన్నగారిపల్లి, చెంచుగారిపల్లి, కొండగట్టుపల్లి, కోటిరెడ్డిపల్లి, పి.కొట్టాల గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి శుక్రవారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం శ్రీనివాసరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి



గదిని ప్రారంభిస్తున్న దాతలు

ధర్మవరం రూరల్: గుంటూరులో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా తమ వంతుగా రూ.4,50,000 వెచ్చించి ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక గదిని నిర్మించినట్లు పట్టణంలోని భంభం బాబా హోటల్ నిర్వాహకుడు పార్వతి శంకర్ తెలిపారు. గురువారం వారు గుంటూరులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్మించిన గదిని ప్రారంభించారు. తమ తల్లిదండ్రులు వెంకటస్వామి, వెంకటరమణమ్మ జ్ఞాపకార్థం గదిని నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట

తాడిమర్రి: మండలంలోని మద్దులచెరువు గ్రామ సమీపంలో ఇటీవల పున: నిర్మించిన సుంకులమ్మ ఆలయంలో గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తాడిమర్రికి చెందిన గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు.

తక్షణసాయం అందజేత

నల్లమాడ: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన శ్రీరాములు (45) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గురువారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేల తక్షణసాయాన్ని మృతుడి భార్య అనంతలక్ష్మికి ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది భార్గవి, హరినాయక్, కార్యకర్త రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

శుభకార్యం

నల్లమాడ: మండల పరిధిలోని ఎన్.ఎనుమలవారిపల్లికి చెందిన బాలచంద్ర కుమార్తె హారతి వివాహం గురువారం కదిరిలో జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టి.రాజశేఖర్‌రెడ్డి, నారపరెడ్డి, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమణ మహర్షి జయంతి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రమణ మహర్షి ఆశ్రమ వ్యవస్థాపకుడు చిప్పల వెంకప్ప

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ఉన్న భగవాన్ రమణ మహర్షి 144వ జయంతిని రమణ మహర్షి ట్రస్టు వ్యవస్థాపకుడు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు మహా గణపతి పూజ, 9:30 గంటల నుంచి రమణుల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 10 గంటలకు అరుణాచల అక్షర మణిమాల కార్యక్రమం, 11:45 గంటలకు అరుణాచల శివ నామసంకీర్తనలతో రమణ మహర్షి చిత్రపటంతో ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సుమారు 30 మంది నిరుపేదలకు దాతలు సహకారంతో ఆలయ ట్రస్ట్ నిర్వాహకుడు చిప్పల వెంకప్ప పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.

బాధ్యతగా మెలగాలి

రామగిరి: ప్రస్తుత సమాజంలో విద్యార్థులు బాధ్యతగా మెలగాలని ఎస్ఐ జనార్దన్‌నాయుడు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గొడవలకు పోకుండా కలిసిమెలిసి చదువుకొని కాలేజ్, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

పుట్టపర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని షాదీమహల్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి కమిటీలను ఎన్నుకుని నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.టి .శ్రీధర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనితమ్మ, నాయకులు శ్యామ్‌వాజ్, గంగాద్రి, అశ్వర్థ నారాయణ, ఆదిమూర్తి, పటాన్‌గౌస్‌బాషా, బాబు, మహబూబ్‌బాషా, అంజనేయులు పాల్గొన్నారు.

తనకల్లులో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'

తనకల్లు: స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ ఆనందయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి తెలియజేయడమే వికసిత్ భారత ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డీ.సరస్వతి, ఏఓ శ్రీహరినాయక్, ఏపీఎం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీడీఓ సాయిమనోహర్ పేర్కొన్నారు. గురువారం బత్తలపల్లి, పోట్లమర్రి గ్రామ సచివాలయాల ఆవరణలో సర్పంచులు అక్కిం కాశమ్మ, అక్కిం దామోదర్ అధ్యక్షతన 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' లో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈఓఆర్డీ దివాకర్, సీహెచ్ఓ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మీ పాల్గొన్నారు.

జోరుగా క్రీడా పోటీలు



ధర్మవరం: బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు



తాడిమర్రిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఓడీచెరువు: క్రీడాకారులకు సూచనలు ఇస్తున్న అంపైర్లు



బత్తలపల్లి: క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జ్వాలాపురం జట్టు

ధర్మవరం/బత్తలపల్లి/ఓడీచెరువు/పుట్టపర్తి అర్బన్/తాడిమర్రి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలో గురువారం ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా బ్యాడ్మింటన్‌లో బ్రాహ్మణవీధి సచివాలయం నుంచి 4 టీములు పాల్గొన్నాయి. అందులో టీం-2, టీం-6 జట్లు విజయం సాధించాయి. అలాగే శారదానగర్ సచివాలయం నుంచి 2 జట్లు పాల్గొనగా టీం-2 జట్టు విజయం సాధించాయి. బత్తలపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ తెలిపారు. ఓడీచెరువు మండల పరిధిలోని అల్లాపల్లి, ఇనగలూరు, మామిళ్ళకుంట్లపల్లి సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మచెరువు, గంగిరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జరిగాయి. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, డీఈసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, నాయకులు ఆదెప్ప పాల్గొన్నారు. తాడిమర్రిలో క్రికెట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు ఎంఈఓ కృష్ణమోహన్‌రెడ్డి కిట్ అందజేశారు. సర్పంచ్ బాలమ్మ, మండల జేసీఎస్ మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజినేయులు పాల్గొన్నారు.